తరంగాలు

జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

బుధవారం

28 ఫిబ్రవరి 2024

సంపుటి : 01

సంచిక :271

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




# మితిమీరిపోతున్న లోన్‌యాప్ వేధింపులు



- రుణాలు తిరిగి కట్టడంలేదని వ్యక్తిగత విషయాల్లో జోక్యం
- మార్ఫింగ్ ఫోటోలతో బెదిరింపులు
- అవమానంతో బాధితుల ఆత్మహత్యలు
- తెలంగాణ రాష్ట్రంలో మరో విషాదం

తరంగాలు-డెస్క్ :

లోన్ యాప్ వేధింపులు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి. తమ వద్ద నుంచి తీసుకున్న రుణాలు తిరిగి ఇవ్వడం లేదని.. వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకొని, మార్ఫింగ్ ఫోటోలతో బెదిరింపులకు పాల్పడుతూనే ఉన్నారు. దీంతో..బాధితులు అవమానంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరో విషాదం చోటుచేసుకుంది. లోన్ యాప్ వేధింపులకు మరో యువకుడు బలి అయ్యాడు. దుండిగల్ ఎయిరోనాటిక్ కాలేజ్ లో బీటెక్ థర్డ్ ఇయర్ చదువుతున్న శీలం మనోజ్ అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. లోన్ యాప్ ద్వారా మనోజ్ లోన్ తీసుకున్నాడు. ఇక ఈఎంఐ కట్టాల్సి ఉండగా.. మనోజ్ ఈఎంఐ చెల్లించలేక పోయాడు. దీంతో.. -మిగతా 2 లో



## హామీలను ఇలా ఎగ్గొడితే ప్రజలు సరైన బుద్ధి చెబుతారు

- కాంగ్రెస్ సర్కారుపై కేటీఆర్ ఘాటు విమర్శలు

తరంగాలు--హైదరాబాద్ :

తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన హామీలను విస్మరిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. అధికారంలోకి వస్తే అందరికీ అన్నీ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు షరతులతో కొందరికి కొన్ని మాత్రమే ఇస్తామంటోందని అన్నారు. ఇచ్చిన హామీలను ఇలా ఎగ్గొడితే ప్రజలు సరైన బుద్ధి చెబుతారని అన్నారు. బీఆర్ఎస్ లేకుండా చేయడం రేవంత్ రెడ్డి తరం కాదని చెప్పారు. కాంగ్రెస్‌లో ఎవరి దుకాణం వారిదే అని కామెంట్ చేశారు. ఆరు తొమ్మిది నెలల్లో కాంగ్రెస్ నేతలు వారిని వాళ్లే తన్నుకు చస్తారని అన్నారు. ఇబ్రహీంపట్నంలో సీన్ రివర్స్ కావాలని.. భువనగిరిలో గెలిచి సత్తా చాటాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# రైతుబంధు, రైతుబీమా పేర్లతో కోట్లు స్వాహా

- నిరుపేదలు, రైతులకు అందాల్సిన సంక్షేమాలు పక్కదారి
- కోట్లు కాజేస్తున్న అవినీతి అధికారులు
- భారీ అవినీతి జరిగిందని కాగ్ నివేదిక
- నకిలీ పత్రాలు సృష్టించి రైతు బీమాకు దరఖాస్తు
- 20 మంది అన్నదాతలు చనిపోయినట్టుగా వారి పేరిట రైతు బీమా తీసుకున్నట్టుగా పోలీసులు తెలిపారు







తరంగాలు-హైదరాబాద్ :

తెలంగాణలో ఒక్కో అవినీతి తిమింగలం బయటపడుతోంది. నిరుపేదలు, రైతులకు అందాల్సిన సంక్షేమ ఫలాలను అన్యాయంగా పక్కదారి పట్టించి కోట్లు కాజేస్తున్న అవినీతి అధికారుల బాగోతాలు వెలుగులోకి వస్తున్నాయి. మొన్న గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భారీ అవినీతి జరిగిందని కాగ్ నివేదిక తేల్చగా నిన్న ఓ మహిళా అధికారి 64 మంది రైతులకు చెందాల్సిన రైతు బంధు డబ్బులను బినామీ ఖాతాలతో పక్కదారి పట్టించిన విషయం బయటికిరాగా ఇప్పుడు ఓ అధికారి -మిగతా 2 లో



## దంచికొట్టనున్న ఎండలు..!

తరంగాలు- హైదరాబాద్ :

తెలంగాణ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. బుధవారం నుంచి క్రమక్రమంగా పగటి ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీంతో రేపట్నుంచి ఎండలు మరింత దంచికొట్టే అవకాశం ఉంది. సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. మార్చి రెండో వారం నుంచి ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉంది. మార్చి రెండో వారంలో ఒక వైపు అధిక ఉష్ణోగ్రతలు, మరో వైపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉం కేంద్ర వాతావరణ శాఖ వెల్లడించింది.

# సోనియమ్మ మాట శిలాశాసనం

- ఆరు గ్యారెంటీలను తప్పనిసరిగా నెరవేరుస్తాం..
- అర్హులకు పథకాలను అందించడమే ప్రజా పాలన ఉద్దేశం..
- మహిళల కళ్లలో ఆనందం చూడాలనే రూ.500 కి గ్యాస్ సిలిండర్..
- సీఎం రేవంత్ రెడ్డి



తరంగాలు-హైదరాబాద్ :

ఎవరు ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పనిసరిగా నెరవేరుస్తుందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అభయహస్తం గ్యారెంటీల్లో భాగంగా ఇవాళ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలను రేవంత్ రెడ్డి మంగళవారం సచివాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఇంట్లో వెలుగులు నింపేందుకు -మిగతా 2 లో



## లాభాల బాటలో విశాఖ స్టీల్ ప్లాంట

- ఏపీ బీజేపీ రాష్ట్రాధ్యక్షురాలు పురందేశ్వరి

తరంగాలు-విశాఖ :

విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్‌పై ఏపీ బీజేపీ రాష్ట్రాధ్యక్షురాలు పురంధేశ్వరి కీలక వ్యాఖ్యలు చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు బదులు లాభాల బాటలోకి తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. స్టీల్ ప్లాంట్‌కు సంబంధించిన వివరాలను కేంద్ర ఉక్కు శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా మూడురోజులకు ఒకసారి వివరాలు తెప్పించుకుంటున్నారని చెప్పారు. అలాగే విశాఖ -మిగతా 2 లో

# మూగబోయిన మరమగ్గాలు



- నిలిచిన వస్త్రోత్పత్తి
- చెల్లించని గత ప్రభుత్వ బకాయిలు
- రోడ్డునపడిన వేలాది మంది కార్మికులు
- నేడు సిరిసిల్లలో సీఐటీయూ ఆధ్వర్యంలో మహాధర్నా

తరంగాలు- సిరిసిల్ల

రాష్ట్రంలో వస్త్రోత్పత్తిలో పేరుగాంచిన కార్మిక క్షేత్రం అయిన సిరిసిల్లలో మరమగ్గాలు మూగబోయాయి. గతంలో లక్షల కొద్దీ మీటర్ల పాలిస్టర్ బట్టను ఉత్పత్తి చేసిన సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఇప్పుడు సంక్షోభంలో కూరుకుపోయింది. గత ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో పాటు ప్రస్తుతం బతుకమ్మ చీరల ఆర్డరు ప్రభుత్వం ఇంకా ఇవ్వకపోవడంతో వస్త్ర వ్యాపారులు మరమగ్గాలను నిలిపివేశారు. దీని ఫలితంగా మరమగ్గాలపై ఆధా -మిగతా 2 లో

## మితిమీరిపోతున్న లోన్‌యాప్ వేధింపులు




( -మెదటి తరువాయి )
రంగంలోకి లోన్ యాప్ ఏజెంట్లు దిగారు. మనోజ్ ను ఈఎంఐ చెల్లించాలని వేధించడం మొదలుపెట్టారు. ఈఎంఐ కట్టడానికి కాస్త లేట్ అవుతుందని చెప్పినా ఎజెంట్లు మనోజ్ మాటలు పట్టించుకోలేదు. మనోజ్ సబంధించిన బంధువులు, పేరెంట్స్, స్నేహితులకు ఫోన్ చేశారు. మనోజ్ ఈఎంఐ చెల్లించాలని ఈఎంఐ టైం అయిపోయిందని డబ్బులు కట్టమంటే కట్టడంలేదంటూ ఫోన్ తెలిపారు.దీంతో బంధువులు, పేరెంట్స్, స్నేహితుల వద్ద నుంచి మనోజ్ కు అడిగారు.. ఈనేపథ్యంలో మనస్తాపం చెందిన మనోజ్ అందరిముందు పరువు పోయిందని భావించి ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే మనోజ్ రూం వద్దకు వెళ్లి స్నేహితులకు షాక్ తగిలింది. మనోజ్ రూంలో విగతజీవిగా పడివుండటంతో కాలేజీ యాజమాన్యానికి విషయం తెలిపారు. దీంతో యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేశారు. హుటా హుటిన పోలీసులు దుండిగల్ ఎయిరోనాటిక్ కాలేజీకి చేరుకున్నారు. పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియాకి తరలించారు. మనోజ్ స్వస్థలం కొత్తగూడెం గా గుర్తించారు. కుటుంబ సభ్యులకు విషయం తెలియజేయడంతో మనోజ్ కుటుంబం కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. తమ కొడుకు చదువుకుని వాళ్లకు పెద్దదిక్కుగా ఉంటాడని అనుకుంటే ఇలా జరుగుతుందని ఊహించలేదని వాపోయారు.

## లాభాల బాటలో విశాఖ స్టీల్ ప్లాంట

( -మెదటి తరువాయి )
లో రైల్వే జోన్ ఏర్పాటు విషయంలోనూ కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని చెప్పారు. రైల్వే జోన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్థలం ఇవ్వలేదని, అందుకే ఆలస్యం అవుతోందన్నారు. రైల్వే జోన్‌కు భూములు ఇవ్వాలని స్వయంగా రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఏపీ ప్రభుత్వాన్ని కోరినట్లు తెలుస్తోంది. భూములు ఇవ్వకపోగా కేంద్ర ప్రభుత్వాన్ని ఈ విషయంలో నిందించడం సరికాదన్నారు. ఆంధ్రాలో ఒకసారి, కేంద్రంలో మరోసారి అనేదే తమ నినాదంగా పురందేశ్వరి పేర్కొన్నారు .

## ఏపీ ప్రభుత్వంతో ప్రాణ హాని ఉంది మీరైనా భద్రత కల్పించండి



తరంగాలు-అమరావతి : మాజీ మంత్రి వైఎస్ వివేకానంద హత్యకేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి తెలంగాణ ప్రభుత్వానికి భద్రత కల్పించాలని కోరాడు. కేసులో అప్రూవర్‌గా మారినందుకుగాను వైసీపీ ప్రభుత్వం తనను బెదిరిస్తోందని, ఆ ప్రభుత్వంతో ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేశాడు. తనకు భద్రత కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డికి మంగళవారం విజ్ఞప్తి చేశాడు. తాను ఎవరినీ కిడ్నాప్ చేయలేదని, కావాలనే ప్రభుత్వం తనను కేసులో ఇరికిస్తుందని వాపోయాడు. 2019 మార్చి 15 తెల్లవారుజామున పులివెందుల లోని నివాసంలో వైఎస్ వివేకానంద దారుణ హత్యకు గురయ్యాడు. ఈ హత్యలో ప్రమేయం ఉందంటూ ప్రధాన కారకుల్లో నలుగురిలో ఒకరైన దస్తగిరిని అరెస్టు చేసి రిమాండ్‌లో ఉంచారు. దస్తగిరి అభ్యర్థన, కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు అతడికి భద్రత కల్పించారు. అయితే తనకు ఏపీ ప్రభుత్వంపై నమ్మకం లేదని, ఆ ప్రభుత్వంతో ప్రాణహాని ఉందని తనకు భద్రత కల్పించాలని తెలంగాణ సీఎం రేవంత్‌ను కోరాడు.

## ఎంపీ వద్దిరాజు వారణాసి పర్యటన




తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో :వారణాసి (బనారస్,కాశీ)లో పెట్రోలియం సహజవాయువు పార్లమెంటరీ స్థాయి సంఘం సమావేశానికి ఎం పి వద్దిరాజు రవిచంద్ర హాజరయ్యారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసిలో మంగళవారం ఛైర్మన్ రమేష్ విధురియ అధ్యక్షతన పార్లమెంటరీ స్థాయి సంఘం సమావేశమైంది. ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యులు, పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్థాయి సంఘం సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పాల్గొనడం విశేషం. దేశంలోని ఉత్తరాది రాష్ట్రాలలో పెట్రోల్,డీజీల్, వంటగ్యాస్ సరఫరాలకు సంబంధించిన తీరుతెన్నులు, నెలకొన్న సమస్యలు,వాటి సత్వర పరిష్కారానికి చేపట్టవలసిన చర్యలపై ఈ సమావేశం చర్చిస్తుంది. ఈ సమావేశంలో స్థాయి సంఘం సభ్యులతో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు,సంస్థల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# రైతుబంధు, రైతుబీమా పేర్లతో కోట్లు స్వాహా

( -మెదటి తరువాయి )
ఏకంగా ఉన్న రైతులను చచ్చిపోయినట్టుగా రికార్డులు క్రియేట్ చేసి వచ్చిన బీమా డబ్బులను కాజేశాడు. అంతేకాదు సుమారు 130 మంది రైతులకు చేరాల్సిన పెట్టుబడి సాయాన్ని కూడా కాజేసి భార్య పేరు మీద ఆస్తులు కూడబెట్టాడు. అయితే తప్పు చేసిన వాడు దొరక్కుండా ఎక్కువ రోజులు తప్పించుకోలేడన్నది మర్చిపోయినట్టున్నాడు ఆ అధికారి. అన్నదాతల పేర అవినీతి చేయటంతో పాపం పండింది. పోలీసులు ఆ అధికారిని అరెస్ట్ చేశారు. మరణించిన రైతులకు బీమా కింద ప్రభుత్వం రూ.5 లక్షల సాయం అందిస్తుండగా రైతుబంధు పథకం కింద పెట్టుబడి కోసం ఎకరాకు ఏడాదికి రూ.10 వేల చొప్పున సాయం అందిస్తుండగా దీన్నే అవకాశంగా తీసుకుని రంగారెడ్డి జిల్లా కొందర్గు మండల వ్యవసాయ శాఖలో విధులు నిర్వహిస్తున్న అధికారి శ్రీశైలం అవినీతికి పాల్పడ్డాడు.మండలంలోని వెంకిర్యాల,తంగళ్లపల్లి, అగిర్యాల, చిన్న ఎల్కిచేర్ల గ్రామాలకు ఇంఛార్జిగా ఉన్న శ్రీశైలం 20 మంది రైతుల




వివరాలను సేకరించి వారు మరణించినట్లుగా తప్పుడు నకిలీ పత్రాలు సృష్టించి రైతు బీమాకు దరఖాస్తు చేసుకుని దాదాపుగా కోటి రూపాయిలు కాజేశాడు. అయితే రైతు బీమా కింద ఇచ్చే పరిహారాన్ని ఎల్ఐసీ చెల్లిస్తుండగా ఆ క్లెయిమ్ల చెల్లింపులకు సంబంధించి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తుంది. ఈ క్రమంలోనే రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలంలో రూ.కోటికి పైగా బీమా పరిహారం పక్కదారి పట్టినట్లు ఎల్ఐసీ గుర్తించింది. ఆ విషయంపై ముంబయిలోని ఎల్ఐసీ ప్రధాన కార్యాలయం ఇచ్చిన సమాచారంతో అధికారులు సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేయగా శ్రీశైలం భాగోతం బయటపడింది. కొందుర్గ్ మండల వ్యవసాయ అధికారి గోరేటి శ్రీశైలంను సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. కొందుర్గు బతికున్న 20 మంది అన్నదాతలు చనిపోయినట్టుగా వారి పేరిట నకిలీ పత్రాలు సృష్టించి రైతు బీమా తీసుకున్నట్టుగా పోలీసులు తెలిపారు. ఇందుకోసం రెండు వేల మంది రైతుల డేటాను సేకరించినట్లుగా పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలోనే సుమారు 130 మంది అమాయక రైతులకు సంబంధించిన ఖాతాల స్థానంలో బినామీ ఖాతాలు పెట్టి రైతుబంధు నగదును సుమారు కోటి రూపాయలను కాజేసినట్టు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఈ కోటి రూపాయలతో శ్రీశైలం తన భార్య పేరు మీద భూములు కొన్నట్టు పోలీసులు గుర్తించారు. రైతుబంధు, రైతుబీమా పేర్ల మీద మొత్తం రూ.2 కోట్లు కొట్టేసిన వ్యవహారంలో అధికారి శ్రీశైలంతో పాటు ఓదెలా వీరస్వామిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు

## సోనియమ్మ మాట శిలాశాసనం



( -మెదటి తరువాయి )
సోనియాగాంధీ ఆరు గ్యారంటీలను తెలంగాణ ప్రజలకు అంకితమిచ్చారని చెప్పారు. సోనియాగాంధీపై విశ్వాసంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం కట్టబెట్టారన్నారు. నిజమైన లబ్ధిదారులకు, అర్హులకు పథకాలను అందించడమే ప్రజా పాలన ఉద్దేశమన్నారు. అందులో భాగంగా ఇవాళ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలు ప్రారంభించుకుంటున్నామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా పథకాలను సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించుకుంటున్నామని తెలిపారు. మహిళల కళ్లలో ఆనందం చూడాలనే రూ.500 గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. పేదలకు పథకాలు చేరేలా అధికారులు విధి విధానాలు రూపొందించారని చెప్పారు. ఆర్థిక నియంత్రణ పాటిస్తూ పేదలకు ఇబ్బంది కలగకుండా పథకాలు అమలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయడంలో తమ ప్రభుత్వం నిబద్ధతతో ఉందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వంపై తండ్రీ కొడుకులు, మామా అల్లుళ్లు తప్పుడు ప్రచారం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. సోనియమ్మ మాట ఇచ్చారంటే అది శిలాశాసనం అన్నారు.

## భార్యను కాల్చి చంపిన భర్త



తరంగాలు-డెస్క్ : యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన భయంకరమైన సంఘటన రాజస్థాన్ లోని ఫలోడిలో జరిగింది. ఒక వ్యక్తి తన భార్యను తుపాకీతో కాల్చి చంపాడు. పేద కుటుంబానికి చెందిన అనామికా బిష్ణోయ్ పాపులర్ ఇన్స్టాగ్రామ్ ఇన్ఫ్లుయెన్సర్. ఈ విషాద ఘటనకు సంబంధించిన ద్రుశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. భర్త మహీరామ్ బిష్ణోయ్ ఈ దారుణానికి పాల్పడిన వెంటనే అక్కడి నుంచి పరారయ్యాడు. కానీ అనామిక బిష్ణోయ్ ఎవరు, ఆమె కథ ఎందుకు ముగిసిందంటే ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే.. 33 ఏళ్ల ఇన్స్టాగ్రామ్ ఇన్ఫ్లుయెన్సర్.. సోషల్ మీడియా లో ఆమెకు లక్ష మందికి పైగా ఫాలోవర్లు ఉన్నారు. ఆమె డాన్సులు చేస్తూ.. తన రోజువారీ జీవితానికి సంబంధించిన రీల్స్ ను షేర్ చేస్తుండేది. బాధితురాలికి ఒక కుమారుడు ఉన్నాడు. అతను అప్పుడప్పుడు తన ఇన్స్టా లైవ్స్ రీల్స్ కనిపిస్తాడు. ఫలోడీ నాగ్పూర్ రోడ్డుకు సమీపంలో ఉన్న నారీ కలెక్షన్ సెంటర్లో బిష్ణోయ్ పనిచేస్తుంటాడు. ఆ మహిళ కొన్నేళ్లుగా భర్తకు దూరంగా ఉంటోంది. ఇదిలా ఉండగా వరకట్నానికి సంబంధించిన కేసులో కూడా వీరిద్దరి మధ్య తగాదాలు మొదలైనట్టు తెలుస్తోంది. ఈ ఘటన మొత్తం బిష్ణోయ్ షాపులో అమర్చిన సీసీటీవీ కెమెరాలో రికార్డయింది. వైరల్ అవుతున్న సీసీటీవీ వీడియోలో ఆమె భర్త ఎక్కడి నుంచో దుకాణంలోకి వచ్చి భార్య కుర్చీలో కూర్చున్న దగ్గరికి వెళ్లాడు. మొదట ఇద్దరూ వాగ్వాదానికి దిగినట్లు కనిపించిన భర్త ఆ వెంటనే పిస్టల్ తీసి ఆమెపై పలుమార్లు కాల్పులు జరిపాడు. ఆ వీడియోలో కనిపిస్తున్నట్లుగా మహిళ మెడపై కాల్పులు జరపడంతో ఆమె అదే కుర్చీలో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది.

# మూగబోయిన మరమగ్గాలు

( -మెదటి తరువాయి )
రపడి జీవిస్తున్న ఆసాములు, నేత కార్మికులు పనులులేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో సీఐటీయూ ఆధ్వర్యంలో నేడు(బుధవారం) సిరిసిల్లలో పెద్దఎత్తున కార్మికులతో మహాధర్నా తలపెట్టారు. రాష్ట్రంలో సిరిసిల్ల, నల్లగొండ, భువనగిరి, గంగాధర, గర్శకుర్తి, తంగళ్లపల్లి, ఆలేరు, చేర్యాల, గద్వాల, నారాయణపేట్ ప్రాంతాల్లో మరమగ్గాలపై వస్త్రం ఉత్పత్తి అవుతోంది. అత్యధికగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 35వేల మరమగ్గాలు ఉండగా, మిగతా చోట్ల 15వేల వరకు ఉన్నాయి. అత్యధిక శాతం ఉన్న సిరిసిల్లలో కొన్ని రోజుల నుంచి వస్త్రోత్పత్తి జరగక సాంచాలు బంద్ అయ్యాయి. దాదాపు 15వేల మంది కార్మికులు పనులు లేక రోడ్డున పడ్డారు. గత ప్రభుత్వం సంవత్సరం పొడవునా ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చింది. కానీ పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయింది. రోజుకు 15లక్షలపైగా మీటర్ల వస్త్రాన్ని ఉత్పత్తి చేసే అవకాశం సిరిసిల్లలో ఉంది. సంవత్సరానికి సుమారు 40 కోట్ల మీటర్ల వస్త్రాన్ని ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉంది. గత ప్రభుత్వం సంవత్సరం పొడవునా 6కోట్ల మీటర్ల వస్త్రం ఉత్పత్తికి ఆర్డర్ ఇచ్చింది. ప్రస్తుత ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్డర్లూ రాకపోవడం, చేసిన వస్త్రం అమ్ముడుపోక వస్త్ర యాజమాన్యాలు తీవ్ర నష్టాల్లో పేరుకుపోయాయి. ఆర్డర్లు ఇవ్వాలని సిరిసిల్ల వస్త్ర వ్యాపారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి ఏటా జనవరి, ఫిబ్రవరి మాసాల్లోనే బతుకమ్మ చీరల ఆర్డర్ సిరిసిల్ల కార్మికులకు వచ్చేది. ఈ ఏట బతుకమ్మ చీరల ఆర్డర్‌ను ప్రభుత్వం ఇంకా ఇవ్వలేదు. ఒకవేళ ఆర్డర్ ఇచ్చినా.. గత ప్రభుత్వ హయాంలోని బకాయిలు విడుదల చేయకపోతే.. కొత్తగా చీరల తయారీ కష్టంగా ఉంటుంది. పెట్టుబడికి డబ్బు లేని



పరిస్థితి.

**పేరుకుపోయిన బకాయిలు**

అధికారిక లెక్కల ప్రకారం 2020 నుంచి 2023 వరకు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు టెస్కో ద్వారా ప్రభుత్వం నేతన్నలకు రూ.265 కోట్ల బకాయి పడింది. 2022 నుంచి 2023 రెండు సంవత్సరాలకు రూ.18 కోట్ల యారాన్ సబ్సిడీ కార్మికులకు చెల్లించాల్సి ఉంది. బతుకమ్మ చీరల బకాయిలు గత ప్రభుత్వం చెల్లింకపోవడంతో వస్త్ర ఉత్పత్తిపై పెట్టుబడి పెట్టిన యజమానులు నష్టపోతున్నారు. దీంతో ఏమీ చేయలేక సాంచాలను బంద్ పెట్టే పరిస్థితి నెలకొంది.

**కార్మికుల దీనస్థితి..**

సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ సంక్షోభం ప్రత్యక్షంగా 15వేల మంది కార్మికులపై పడింది. పరోక్షంగా సిరిసిల్ల ప్రాంతంలోని వ్యాపారాల్లోనూ నెలకొంది. పనులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఈ సమస్యపై దృష్టిసారించకపోతే సిరిసిల్లలో గతంలో మాదిరిగా నేతన్నలు ఆకలి కేకలతో అలమటించే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల సంక్షేమంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వానికి అవసరమయ్యే వస్త్ర ఆర్డర్లను ఇచ్చి ఉపాధి కల్పిస్తే సిరిసిల్లకు పూర్వం వైభవం వస్తుంది.

**ఉపాధి లేక పస్తులుంటున్న కార్మికులు : మూశం రమేష్, పవర్‌లూమ్స్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు**

సిరిసిల్లలో కొన్నిరోజుల నుంచి పనులు లేక మరమగ్గాలపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత ప్రభుత్వ నిర్వాకం నేతన్నలకు శాపంగా మారింది. గత ప్రభుత్వం సంవత్సరం పొడవునా ఉపాధి కల్పిస్తామని ఏడాది క్యాలెండర్ విడుదల చేసి హామీ ఇచ్చి మోసం చేసింది. ఇప్పుడున్న ప్రభుత్వం బతుకమ్మ చీరల ఆర్డర్‌లు ఇప్పటికీ ఇవ్వలేదు. ప్రభుత్వం స్పందించి బతుకమ్మ చీరల ఆర్డర్ ఇచ్చి నేత కార్మికులను ఆదుకోవాలి.

**బకాయిలు చెల్లించాలి : కోడం రమణ, పవర్‌లూమ్స్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు**

2020-23 వరకు బతుకమ్మ చీరలకు సంబంధించిన బకాయిలను ప్రభుత్వం చెల్లించలేదు. దీనివల్ల ఎస్ఎస్ఐ యూనిట్ల యజమానులు, ఆసాములు, కార్మికులు నష్టపోయి సాంచాలు బంద్ పెట్టే పరిస్థితిలో ఉన్నారు. దీంతో కార్మికులు, ఆసాములు రోడ్డున పడే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం బకాయిలు చెల్లించి సంక్షోభం నుంచి గట్టెక్కించాలి. అలాగే రెండేండ్ల నూలు రాయితీ రూ.18కోట్లు కార్మికులకు వెంటనే మంజూరు చేయాలి.

# మానవసేవే మాధవసేవ

-దాతృత్వాన్ని చాటుకున్న నాసిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డికి అభినందనలు.

- దీర్ఘకాల వ్యాధిగ్రస్తుడికి రూ" పదివేల ఆర్థిక సహాయం అందించిన నాసిరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి ట్రస్ట్.

-జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి.



పినపాక/తరంగాలు
మానవసేవే మాధవ సేవ అని ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్న నాసిరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో దీర్ఘకాలంగా బాధపడుతున్న చెట్టుపల్లి వెంకటేశ్వర్లు (బొంబాయి) వైద్యం చేయించుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకుని వినయ్ కుమార్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి రూ" పదివేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సాంబశివరెడ్డి మాట్లాడుతూ గడచిన మూడు సంవత్సరాలుగా వినయ్ కుమార్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ చైర్మన్ నాసిరెడ్డీ విజయభాస్కర్ రెడ్డి అనేక సేవా కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించటం అభినందనీయమన్నారు.

# వైరా మున్సిపాలిటీ లో రాష్టంలోనే అధిక ఇంటి పన్నులు

-98 లక్షల నుంచి మూడు కోట్ల రూపాయలు కు టార్గెట్ పెంచిన ప్రభుత్వం

-ప్రజలపై ఇంటి పన్నులు భారం తగ్గించాలి


-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా వైరా : తెలంగాణ రాష్ట్రం లోనే వైరా మున్సిపాలిటీ లో ఇంటి పన్నులు భారం ఎక్కువ ఉందని ప్రజలపై ఇంటి పన్నులు భారం తగ్గించాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. వైరా మున్సిపాలిటీ 98 లక్షల రూపాయలు నుంచి 3 కోట్ల రూపాయలు పన్నులు టార్గెట్ నిర్ణయం ఎలా చేశారు అని ప్రశ్నించారు, ఇంటి పన్నులు చూసి ప్రజలకు గుండె పోటు వస్తుంది అని అన్నారు, ఒకే మాదిరిగా ఉన్న నివాసాలకు 500 నుంచి 5000 వరకు బ్రహ్మణపల్లి బోడేపూడి కాలనీ, గండగలపాడు, లాలాపురం నిరుపేదలు నివాస గృహాలలో కొన్ని కుటుంబాలు కు ఐదు వేల రూపాయలు నుంచి పది వేల రూపాయలు ఇంటి పన్నులు జెనరేట్ అయింది అని గత సంవత్సరం ఇంటి పన్నులు చెల్లించిన వారికి కూడా అదనపు చార్జీలు భారం వేస్తున్నారు అని రాంబాబు తెలిపారు వైరా మున్సిపాలిటీ 2018 లో నూతనంగా ఏర్పడిన సమయంలో ఐదు సంవత్సరాలు ఇంటి పన్నులు పెరగవు, అదనపు భారం ఉండదని ప్రభుత్వం ప్రకటించి నేడు ప్రభుత్వం ఇష్టానుసారంగా పన్నులు భారం ప్రజలపై వేయడం విరమించుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా పట్టణ కమిటీ సభ్యులు పైడిపల్లి సాంబశివరావు పాల్గొన్నారు.

# త్రిపుర రాష్ట్ర గవర్నర్ ను సన్మానించిన

- జిల్లా కార్యదర్శి మొలుగూరు శ్రీనివాస్.....



తరంగాలు /సంగెం
ఓరుగల్లు సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో త్రీపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి ఆత్మీయ పౌర సన్మాన కార్యక్రమం హంటర్ రోడ్ లోని డి కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేయడం జరిగింది త్రీపుర రాష్ట్ర గవర్నర్ గా బాధ్యతలు స్వీకరించిన తరువాత మొట్టమొదటిసారిగా వరంగల్ ఉమ్మడి జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ఇంద్రసేనారెడ్డిని శాలువాతో సన్మానించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్ (ఛౌకీధార్)

# భారతీయ జనతా పార్టీ రాష్ట్ర స్పోక్ పర్సన్ అధికార ప్రతినిధిగా భట్టు నాగేశ్వరరావు

పినపాక/తరంగాలు :భారతదేశంలో అన్ని వర్గాలకు బడుగు బలహీన పేద ప్రజలకు అండదండగా ఉండి సేవలందించే పార్టీ భారతీయ జనతా పార్టీ అని కొన్ని ఏళ్లుగా పరిష్కారం కానీ శ్రీరామచంద్రుని మందిర వివాదాన్ని పరిష్కరించిన పార్టీ గిరిజన వనదేవతలు సమ్మక్క సారక్క పేర్లతో గిరిజన యూనివర్సిటీని స్థాపించిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని అందుకే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుల కిషన్ రెడ్డి నాయకత్వంలో ముచ్చటగా మూడోసారి మన ప్రియతమ నాయకుడు భారత ప్రధాని నరేంద్ర మోడీని అధిక మెజార్టీతో అధిక స్థానాలలో గెలిపించాలని గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి స్పోక్ పర్సన్ గా నియమితులైన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు భట్టు నాగేశ్వరావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో సేవలు చేసే అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు



కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి బిజెపి పార్టీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్ కి సహకరించిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి అమర్ సింగ్ తిలావత్ కి మాజీ పార్లమెంట్ సభ్యులు మాజీ మంత్రి సురేష్ రెడ్డి కి మాజీ ప్రభుత్వ సలహాదారులు విశ్రాత కలెక్టర్ పెద్దలు రాంచంద్రుడు కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేంచందర్ రెడ్డి కి పెద్దలు కాశం వెంకటేశం కి గిరిజన మోర్చా ప్రాథన కార్యదర్శి రవి నాయక్ కి బి జె పి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమన్వయ కర్త పెద్దలు సోమసుందర్ కి కన్వీనర్ గోపిక్రిష్ణ కి భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా బి జె పి అధికార ప్రతినిధి నాగేశ్వరరావు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కి సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాల మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల కోసం విద్యార్థులు ఎదురుచూపు

-సమయపాలన పాటించని టీచర్లు

- గేటు ముందు రోడ్డుపై విద్యార్థులు

-9:30 కు తొర్రూర్ అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాల గేట్ల తాళం తీసిన వైనం

-పాఠశాలకు వచ్చిన పిల్లలు రోడ్లపై తిరుగుతున్నారని పాఠశాల ముందుతల్లిదండ్రుల ఆందోళన







తరంగాలు న్యూస్ తొర్రూర్: మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో దాదాపు 120 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రధానోపాధ్యాయులతో కలిసి మొత్తం ఏడుగురు టీచర్లు ఈ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. ఏ ఒక్కరోజు కూడా ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా ఇష్టారాజ్యంగా టీచర్లు వస్తున్నారని విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పాఠశాలకు వచ్చే విద్యార్థులు 9 గంటలకు రావడంతోపాఠశాల గేటుకు వేసిన తాళం తీయకపోవడం వలన విద్యార్థులు ప్రతిరోజు గేటు ముందే కూర్చుని ఉపాధ్యాయుల కోసం విద్యార్థులు ఎదురుచూస్తుంటారని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు ఇట్టి విషయంపైపాఠశాలలోని ఉపాధ్యాయులతో మాట్లాడగా... మేము ప్రతిరోజు ప్రార్థన 9:35 నిమిషాలకు వస్తామని, స్కూలుకు పిల్లలని ప్రతిరోజు 9 గంటలకు ఎందుకు పంపిస్తున్నారు మేము మా కుటుంబాలను మా పిల్లలను వదిలి అంత త్వరగా రాలేము మా పిల్లల్ని మేము చూసుకోవాలి కదా అని ఉపాధ్యాయుడు ఇష్టం వచ్చినట్టుగావిద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో చిన్నపిల్లల కిడ్నాప్ కలకలంతో తల్లిదండ్రులు హడలెత్తుతుంటే అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయులు మాత్రం విద్యార్థుల గురించి పట్టించుకోకుండా ఉంటున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు.

# విజయ సంకల్ప బస్సు యాత్రను విజయవంతం చేయాలి

-మొలుగూరి శ్రీనివాస్ ఛౌకీధార్...



తరంగాలు /సంగెం :భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ చేపట్టినటువంటి విజయ సంకల్ప బస్సు యాత్రను భారతీయ జనతా పార్టీ సంగెం మండల నాయకులు కార్యకర్తలు ఈనెల 29వ తేదీన సాయంత్రం ఐదు గంటలకు పరకాల లో జరిగే స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ను విజయవంతం చేయుటకు మోటార్ సైకిల్ పై ర్యాలీగా పరకాల చలివాగు దగ్గర స్వాగతం పలికి పరకాల బస్టాండ్ లో జరిగే స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ను విజయవంతం చేయాలి భారతీయ జనతా పార్టీ బూత్ స్థాయి కార్యకర్తలు నాయకులు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని అఖండ మెజార్టీతో గెలిపించుటకు మోడీ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి గడపగడపకు తీసుకుపోయి ప్రజలను చైతన్య పరుస్తూ కేంద్రంలో నరేంద్ర మోడీ ముచ్చటగా మూడోసారి 400 సీట్లకు పైగా విజయం సాధించి అధికారంలోకి వస్తారని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్ (ఛౌకీధార్)అన్నారు

# ప్రమాదవశాస్తు తాడిచెట్టు పైనుంచి జారిపడ్డ గీత కార్మికుడు.



తరంగాలు /పరకాల: పరకాల నియోజకవర్గం నడికూడ మండలం రాయపర్తి గ్రామానికి చెందిన మార్క శంకరయ్య వయస్సు 48 సంవత్సరాలు వృత్తిరీత్యా గీత కార్మికుడిగా జీవనం సాగిస్తున్న నేపథ్యంలో సోమవారము సాయంత్రము 5:30 గంటల సమయమున వృత్తిరీత్యా తాడిచెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాస్తు చెట్టు జారి కింద పడడంతో తీవ్రమైన గాయాలు కావడంతో తోటి గీత కార్మికులు మార్క శంకరయ్యను పరకాల లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు రాయపర్తి గౌడ సంఘం అధ్యక్షుడు మార్క తిరుపతి గౌడ్ మాట్లాడుతూ గీత వృత్తిపై ఆధారపడి కుటుంబ పోషణ సాగించే మార్క శంఖర్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ తెలంగాణలో మునిగే నావ

-బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్...



తరంగాలు /సంగెం
కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఒక మునిగే నావ లాంటిదని, అందులో ఎవరెక్కిన మునిగిపోక తప్పదని బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్ జోష్యం చెప్పారు. తదనంతరం మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి రాలేని కాంగ్రెస్ పార్టీకి, తెలంగాణ రాష్ట్రంలో లేని బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే ఆ ఓటు వృధా అవుతుందని అర్థం చేసుకోవాలని ఓటర్ మహాశయులకు, ప్రజలకు, మేధావులకు రెండు చేతులెత్తి నమస్కరిస్తున్నాను అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ శాసనసభ ఎన్నికలవేళ బిజెపి బిఆర్ఎస్ ఒక్కటే అని ప్రతి మీటింగులో అనడం మూలంగా ప్రజలలో తప్పుడు సంకేతం పోయి బిజెపి పార్టీకి తెలంగాణలో నష్టం జరిగిందని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎన్నికల అప్పుడు ఇచ్చిన 6 గ్యారంటీలను ఎంపీ ఎన్నికల ముందు నెరవేర్చాలని అన్నారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అనుకున్నాన్ని ఎంపీ సీట్లు రాకపోతే 6 గ్యారెంటీలు అమలు చేయరని కాడి ఎత్తేయడం ఖాయమని హెచ్చరించారు. భారతదేశంలో నరేంద్ర మోడీ పరిపాలన ఒక నీతివంతమైన, ఎలాంటి కుంభకోణాలు లేనటువంటి పరిపాలన అందిస్తుంటే రైతు ఉద్యమం పేరుతో ఢిల్లీ నగరంలో ఇండియా కూటమి వెనుక ఉండి నడిపించడం సిగ్గుచేటని, ఇండియా కూటమి నరేంద్ర మోడీ తలలో ఉన్న వెంట్రుక కూడా పీకలేరని అన్నారు. ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఎక్కువ సీట్లను గెలుచుకొని నరేంద్ర మోడీ కి కానుకగా ఇవ్వడం ఖాయమని బిజెపి గెలుపును ఎవరు ఆపలేరని దుయ్యబట్టారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**-ఏజెన్సీ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పోలీసు అధికారులు నిత్యం వారికి అందుబాటులో ఉండాలి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**






**పినపాక/తరంగాలు:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఇల్లందు సబ్ డివిజన్లోని ఏజెన్సీ పోలీస్ స్టేషన్లయిన గుండాల,ఆళ్లపల్లి,కొమరారం మరియు బోడు పోలీస్ స్టేషన్లను సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న పోలీసు అధికారులను ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి అట్టి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అధికారులకు సూచించారు.సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు.అదేవిధంగా నిషేధిత మావోయిస్టుల కదలికలపై కూడా ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు.అనంతరం ఆయా పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న అధికారులు మరియు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామని తెలియజేశారు.

# నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై తిరుగుతున్న 44 వాహనాలు సీజ్: ట్రాఫిక్ ఏసీపీ



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** నంబర్ ప్లేట్ లేకుండా నగరంలో చక్కర్లు కొడుతున్న 44 వాహనాలు సీజ్ చేసిన్నట్లు ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నగరంలో నిబంధనలు అతిక్రమించి రోడ్లపై నడుపుతున్న వాహనాలపై నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ తనిఖీలో భాగంగా ఈరోజు పలు కూడళ్ళలో నెంబరు లేకుండా, రిజిస్టర్ లేని వాహనాలపై కేసులకు జరిమానా విధించినట్లు తెలిపారు. నెంబరు ప్లేట్ ట్యాంపరింగ్ చేసిన స్పోర్ట్స్ బైక్ పై కేసు నమోదు చేసేందుకు ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లకు తరలించినట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడుపుతున్న వారు చలనాల నుండి తప్పించుకోవడంతో పాటు ట్రాఫిక్ పోలీసులు గుర్తించకుండా ఉండేందుకు రిజిస్ట్రేషన్ నంబర్ లోని టీఎస్, ఏపీ అక్షరాలతో పాటు చివరి రెండు నంబర్లు కనిపించకుండా స్టిక్కర్స్, ప్లాస్టర్స్,మాస్క్ లు వేస్తున్నారని తెలిపారు. కొన్ని వాహనాలకు ముందు నంబర్ ప్లేట్ కరెక్ట్ గా ఉన్నప్పటికీ వెనుక నంబర్ ప్లేట్ మాత్రం బెండ్ చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి రాంగ్ నెంబర్ ప్లేట్లతో రోడ్లపై ఇష్టమొచ్చినటుగా ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్నారని పెర్కొన్నారు. నంబర్ లేని బైక్స్ పై చైన్ స్నాచర్లు నేరాలు చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. నంబర్ ప్లేట్ లేని వికృతమైన నంబర్ ప్లేట్‌లను కలిగిన వాహనాలపై 420/511 మరియు ఏం వి చట్టం కింద కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి నెలలోనే 203 వాహనాలకు జరిమానా విధించడం జరిగిందని, మళ్లీ పునరావృతం ఆయితే కేసులు నమోదు చేస్తునట్లు తెలిపారు.

# రాగిజావ గ్లాసుల పంపిణీ

**-విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి-ఎన్ ఆర్ ఐ భావన**



**తరంగాలు /నడికూడ:** నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు రాగి జావ త్రాగడానికి స్టీల్ గ్లాసులు పంపిణీ చేశారు. అమెరికాలో డాటా సైంటిస్ట్ గా పని చేస్తున్న తాడూరి మిథున్ జన్మదినం సందర్భంగా ఆయన సతీమణి భావన వచ్చి పాఠశాలలో చదువుతున్న 84 మంది విద్యార్థులకు రాగి జావా త్రాగడానికి స్టీల్ గ్లాసులు అందజేశారు. అనంతరం భావన మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా, విని బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి మిథున్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దంపతులకు ఉపాధ్యాయుల, విద్యార్థుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా వాలంటీర్ జ్యోతి, ఐఆర్పి రమేష్, అంగన్వాడి టీచర్ సంధ్య, భీముడు లక్ష్మి మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

# పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-రెండు నెలలలో కోటి నలబై లక్షల వరకు ఆన్‌లైన్ ద్వారా మోసం**
**-నేరగాళ్ల ఖాతాలోకి వెళ్లకుండా 25 లక్షలు ఫ్రిజ్ బాధితుల ఖాతాలోకి రిఫండ్ అయిన ఆరు లక్షలు**
**-ఫోన్‌కాలర్ నుంచి వచ్చిన ఎలాంటి లింకులను ఓపెన్ చేయొద్దు.**
**-సైబర్‌నేరగాళ్ల మాయలో పడి మోసపోతే.. సైబర్‌క్రైమ్ టోల్‌ఫ్రీ నంబర్ 1930కు కాల్ చేయండి**
**-ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఇటీవల ఆన్‌లైన్ మోసాలకు సంబంధించి కేసులు ఎక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సైబర్ మోసగాళ్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని తమకు అనుకూలంగా మార్చుకొని అమాయకులను బురిడీ కొట్టిస్తూ అనేక రకాలుగా నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ ఏడాది ఇప్పటికే 292 ఫిర్యాదు వచ్చాయని తెలిపారు. కోటి నలబై లక్షల వరకు ఆన్‌లైన్ ద్వారా బాధితులు మోస పోయినట్లు తెలిపారు. ఇందులో నేరగాళ్ల ఖాతాలోకి వెళ్లకుండా 25 లక్షల వరకు ఫ్రిజ్ చేసినట్లు తెలిపారు. పోగొట్టుకున్న నగదు తిరిగి బాధితుల ఖాతాలోకి ఆరు లక్షల రూపాయలు వెళ్లినట్లు తెలిపారు. పెరిగిపోతున్న టెక్నాలజీకి తగ్గట్టుగానే ఖాతాల్లోని డబ్బులు దోచుకోవడమే కాకుండా ఫోన్లలోని రహస్య సమాచారాన్ని సైతం తస్కరిస్తారని పెర్కొన్నారు. కేవలం అవగాహనలేమి కారణంగా వ్యక్తిగత గోప్యత, భద్రత కోల్పోతున్నారని తెలిపారు. సైబర్‌నేరగాళ్లు ఎదో ఆశ చూపి వల వేస్తుంటారని, నేరగాళ్ల చేతిలో పడి మోసపోతే ...మాత్రం వెంటనే సైబర్‌క్రైమ్ టోల్‌ఫ్రీ నంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా మీ ఖాతాలో తిరిగి మీ నగదు పొందే ఆవకాశం వుంటుందని సూచించారు.తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీఎస్‌సీఎస్‌బీ) ఆధ్వర్యంలో 24/7 ఈ కాల్‌సెంటర్ పనిచేస్తుందని తెలిపారు. ఈ సెంటర్‌కు వచ్చే కాల్స్‌ను మేనేజ్ చేసేందుకు అత్యాధునిక టెక్నాలజీ సాఫ్ట్‌వేర్‌ను పోలీసులు ఉపయోగిస్తున్నారని తెలిపారు. ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా టోల్‌ఫ్రీ నంబర్‌కు వచ్చే కాల్స్ నేరుగా అక్కడ పనిచేసే సిబ్బందికి వెళ్తుంటాయని తెలిపారు. ఈ కాల్ సెంటర్‌కు ఆయా బ్యాంకుల రిస్క్‌మేనేజ్‌మెంట్ టీమ్‌లు అనుసంధానమై ఉంటాయని. సైబర్‌నేరాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి, తమ వైపు నుంచి తక్షణ చర్యలు తీసుకునేందుకు రిస్క్‌మేనేజ్‌మెంట్ టీమ్స్‌ను అందుబాటులో ఉంటాయని తెలిపారు. దీంతో కాల్‌సెంటర్ నుంచి సమాచారం వెళ్లగానే.. ఆయా బ్యాంక్ రిస్క్ మేనేజ్‌మెంట్ టీమ్స్ అప్రమత్తమై బ్యాంకు ఖాతాల ఆధారంగా డబ్బు ఎక్కడికి వెళ్లిందనే విషయాన్ని గుర్తించి, ఆ ఖాతాలను ఫ్రీజ్ చేస్తారని తెలిపారు. నేరగాళ్లు ఆ ఖాతాల్లో నుంచి డబ్బు డ్రా చేయకుండా ఉంటే.. అందులో ఉండే నగదు కూడా ఫ్రీజ్ అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అప్లికేషన్స్ మోసాలు, ఆన్‌లైన్ జాబ్ మోసాలు, కస్టమర్ కేర్ మోసాలు, క్రెడిట్ డెబిట్ కార్డ్ మోసాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల పేరుతో, ఆధార్ ప్రామాణీకరణ మోసాలు ఇలా అనేక రకాలుగా మోసం చేసినట్లు తెలిపారు. ఇప్పటికి సైబర్ క్రైమ్ పోలీసులు అనేక కార్యక్రమాల ద్వారా యువతకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు.

# ఎన్నికల నోడల్ అధికారులు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి

**-ఖమ్మం కలెక్టర్ వి పి గౌతమ్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఎన్నికల నోడల్ అధికారులు కేటాయించిన విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నోడల్ అధికారులతో ఎన్నికల సన్నద్ధత పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల విధులు చాలా కీలకమైనవని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా చేపట్టాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది డాటా నమోదు పూర్తి చేయాలన్నారు. అన్ని విభాగాల వారికి శిక్షణ పూర్తి చేయాలన్నారు. ఎన్నికలకు కావాల్సిన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలన్నారు. పోలీసు బందోబస్తు పకడ్బందీగా చేయాలన్నారు. రూట్ అధికారులు, సెక్టార్ అధికారుల నియామకం పూర్తి చేయాలన్నారు. పోలీస్ లకు ఎన్నికల విధులపై శిక్షణ ఇవ్వాలన్నారు. కేంద్రీకృత రిషిప్షన్ ఏర్పాటుచేస్తున్నట్లు, అందుకనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సిసి కెమెరాల ఏర్పాటు ఉండాలని, పోలింగ్ కేంద్రం బయట ఎన్ని పోలింగ్ కేంద్రాలకు సిసి కెమెరాల ఏర్పాటు చేయాలో కార్యాచరణ చేయాలన్నారు. ఇవిఎం లు, ఎన్నికల సిబ్బంది రవాణాకు పటిష్ట ప్రణాళిక చేయాలన్నారు. వాహనాలకు జిపిఎస్ సిస్టం అమర్చి, వాటిని ట్రాక్ చేయాలన్నారు. స్వీప్ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. గత ఎన్నికల్లో ఓటర్ టర్నోవర్ తక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాల పరిధిలో సర్వే చేపట్టి, ఓటింగ్ పెరిగేలా ప్రణాళికాబద్ధ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ఖర్చు నియంత్రణ పై పర్యవేక్షణ చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎస్ఎస్టి, వివిటిల ఏర్పాటుచేసి, శిక్షణ ఇవ్వాలన్నారు. ఎంసిఎంసి కమిటీ ద్వారా పెయిడ్ న్యూస్, ప్రకటనల ఖర్చును వ్యయ నియంత్రణ కమిటీకి ఎప్పటికప్పుడు పంపాలని, ప్రెస్ మీట్స్ నిర్వహణ, సమాచార లోపం లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లా కంట్రోల్ రూమ్ ను 247 నిర్వహించాలని, ఫిర్యాదులు, సమస్యలు ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా అమలుచేయాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు ఎస్ఐ దుర్గాప్రసాద్ ను సస్పెండ్ చేసిన సిపి అంబర్ కిషోర్

**- కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే చల్లా..**
**- రేంపు చేపట్టిన ధర్నా కార్యకరం విరమించుకుంటున్నట్లు వెల్లడి..**
**-సిపి నిర్ణయంతో హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు..**
**-అకారణంగా కేసులు బనాయించి ప్రజలను ఇబ్బందులకు గురిచేసే పోలీసు అధికారులకు సిపి నిర్ణయం ఒక గుణపాఠం లాంటిది..**
**-బి.ఆర్.ఎస్. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా..వారికి అండగా ఉంటా..**



**తరంగాలు/ ఆత్మకూర్:** ఈ నెల 25న ఆత్మకూరు మండలం అగ్రంపాడ్ జాతరలో సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను కుటుంబ సభ్యులు మరియు కొంత మంది బి.ఆర్.ఎస్.నాయకులు, కార్యకర్తలతో కలిసి దర్శనం చేసుకొని వస్తున్న క్రమంలో కొంత మంది నాయకులు జై తెలంగాణ నినాదం చేశారనే నెపంతో ఉద్దేశపూర్వకంగా,అధికార పార్టీ నాయకుల మెప్పుకోసం అక్రమ కేసులు బనాయించి, థర్డ్ డిగ్రీ ఉపయోగించి బి.ఆర్.ఎస్. నాయకులను విచక్షణారహితంగా కొట్టిన ఆత్మకూర్ ఎసై దుర్గాప్రసాద్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సిపి నిర్ణయంతో పరకాల నియోజకవర్గం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఇట్టి కేసును మరింత లోతుగా దర్యాప్తు జరిపి ఇందులో భాగస్వాములైన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సిపి ని చల్లా ధర్మారెడ్డి కోరారు. సిపి నిర్ణయంతో రేపు అనగా తేదీ.28 న ఆత్మకూరు మండల కేంద్రంలో చేపట్టిన ధర్నా కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఈ సంఘట జరిగినప్పటి నుండి మాతో పాటు ఉంటూ మాకు మా కార్యకర్తలకు అండగా ఉన్న మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అధికార పార్టీ నాయకుల మెప్పుకోసం అకారణంగా కేసులు పెట్టి ప్రజలను,ఇతర పార్టీల నాయకులను, కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసే పోలిసు అధికారులకు సిపి నిర్ణయం ఒక గుణపాఠం లాంటిదని పేర్కొన్నారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలు ఎవరు భయపడాల్సిన పనిలేదని మీకు అండగా ఉండి కంటికి రెప్పలా కాపాడుకుంటాలని చల్లా ధర్మారెడ్డి అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులను ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని తెలిపారు.

## నేడు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా పాలేరు :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజక వర్గంలో బుధవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం పది గంటలకు తిరుమలాయపాలెంలో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసి, ఆ మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. పదకొండు గంటలకు కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడంతో పాటు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తానని పేర్కొన్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరిలో మినీ క్రీడా మైదానానికి శంకుస్థాపన చేసి మండలంలోని కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. అలాగే సాయంత్రం ఐదు గంటలకు 59వ డివిజన్ దానవాయిగూడెంలో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.



జాతీయ దిన పత్రిక తరంగాలు RNI. TELTEL/2022/83463 Tharangalu Daily News Paper

# ప్రజల ఆశీస్సులతో ఆరు గ్యారెంటీల అమలు

**-కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు సుంచు సంతోష్, సోమరాజ శేఖర్**



తరంగాలు/తొర్రూరు : ప్రజల ఆశీస్సులతో ఆరు గ్యారంటీలు అమలుకు నోచుకుంటున్నాయని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమరాజ శేఖర్ తెలిపారు. గృహజ్యోతి, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సందర్భంగా మంగళవారం డివిజన్ కేంద్రంలోని గాంధీ విగ్రహం ఎదుట కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహ జ్యోతి పథకంతో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 లకే వంట గ్యాస్ సిలిండర్ పథకాలను ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి చూపుతుందన్నారు. మార్చి మొదటి వారం నుంచి గృహజ్యోతికి అర్హులైన వారందరికీ ఈ పథకం కింద జీరో బిల్లులు జారీ చేస్తారని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉండి, 200 యూనిట్లలోపు గృహ విద్యుత్ వినియోగించే వారందరికీ ఈ పథకం వర్తిస్తుందని పేర్కొన్నారు. రూ.500 లకే గ్యాస్ సిలిండర్ హామీ అమలుతో మహిళలకు వంట కష్టాలు ఉండబోవన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, త్వరలో రూ.2 లక్షల రుణమాఫీ కూడా చేస్తారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే 25 వేల ఉద్యోగాలు ప్రభుత్వం భర్తీ చేసిందని పేర్కొన్నారు. మరో 6 వేల ఉద్యోగాలను భర్తీ చేయబోతుందని తెలిపారు. యువకులకు ఉద్యోగాలు కల్పించేందుకు 10 స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేయబోతుందని తెలిపారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో గుర్తూరు లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు కాబోతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు నర్కూటి గజానంద్, భూసాని రాము,తూనం రోజా, నర్కూటి గజానంద్,కాంగ్రెస్ నాయకులు చెవిటి సధాకర్, హనుమాండ్ల నరేందర్ రెడ్డి,జాటోత్ రవి నాయక్, వెంకట సాయిలు, బచ్చలి లక్ష్మణ్, లాక్య నాయక్, రామచంద్రయ్య, బి.వెంకన్న యాదవ్, రామ్మూర్తి, కిషన్ రెడ్డి, సోమిరెడ్డి, అశోక్, సాగర్, యాదవ్, కర్ర అశోక్ రెడ్డి, సంతోష్ నాయక్, కృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మత్తులో పత్రికా విలేఖరి పై దాడి

**-ఖమ్మం జిల్లా తిరుమల పాలెం మండలం**





తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో తిరుమల పాలెం మండలం : విధి నిర్వహణలో ఉన్న పత్రికా విలేకరిపై గంజాయి మత్తులో దాడి చేసిన సంఘటన తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా కలకలం రేపింది. తిరుమలాయపాలెం మండలంలో పత్రికా విలేకరుగా విధులు నిర్వహిస్తున్న కామల్ల వీరయ్య మంగళవారం పిండి ప్రోలు శివారులో ఉన్నటువంటి గణేష్ రెస్టారెంట్లో భోజనం చేస్తున్న అతనిపై పిండిప్రోలు గ్రామానికి చెందిన రావిండ్ల అశోక్ గంజాయి మత్తులో పత్రికా విలేకర్ కామల్ల వీరయ్యతో ఘర్షణకు దిగి ఈ పత్రిక విలేకరులే పత్రికలలో గంజాయి గురించి వార్త కథనాలు రాస్తూ మమ్ములను పోలీసులకు పట్టిస్తున్నారని బూతులు తిడుతూ పక్కనే టేబుల్ పై ఉన్న స్టీల్ వాటర్ జగ్గుతో పత్రికా విలేకర్ ముఖం పై బలంగా కొట్టి రక్తం వచ్చేలా గాయపరిచాడు. వెంటనే పత్రిక విలేఖరి కామాల్ల వీరయ్య తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్లో రావిండ్ల అశోక్ పై ఫిర్యాదు చేశాడు. విలేకరిపై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేయా విధి నిర్వహణలో ఉన్న పత్రిక విలేకరి కామల్ల వీరయ్య పై గంజాయి మత్తులో దాడి చేసిన వ్యక్తిని తక్షణమే అరెస్టు చేయాలని టీయూడబ్ల్యూజే ఐ జే యు జిల్లా నాయకులు పప్పుల శ్రీనివాసరావు బోడపట్ల సతీష్ మేకల నాగరాజు డిమాండ్ చేశారు

# చత్తీస్ఘడ్ లో తూటాల మోత.

తరంగాలు ప్రతినిధి/నూగూరు వెంకటాపురం :చత్తీస్ఘడ్ రాష్ట్రం,బీజాపూర్ జిల్లా జాంగ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని చోటేతుంగాలి అటవీ ప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి ఈ కాల్పుల్లో నలుగురు మావోయిస్ట్ మృతి చెందినట్లు సమాచారం,పోలీసులు ఘటనా స్థలం నుంచి భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు



# రెండు గ్యారెంటీలతో పేదలకు లబ్ధి చేరుతుంది...


**-ఎమ్మెల్యే యశస్విని రెడ్డి...**




తరంగాలు/తొర్రూరు:ఇంటింటా గృహజ్యోతి వెలుగులు, ప్రతి ఇంటా ప్రగతి కాంతులు, మహాలక్ష్మితో మహిళలకు ఆర్థిక శక్తి, ప్రజా పాలనతో తిరుగులేని నారీ శక్తి, ప్రజా పాలనలో పండుగ రోజు అని మాట ఇచ్చాం.. చేసి చూపిస్తున్నాం.. అని యువ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మరో రెండు గ్యారంటీలు సబ్సిడీ గ్యాస్ సిలిండర్ , ఉచిత విద్యుత్ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించగా మంత్రులు, సహచర ఎమ్మెల్యే లతో కలిసి ప్రారంభ వేడుకలో పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలో భాగంగా మరో రెండు పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని, మహాలక్ష్మి రూ.500 సబ్సిడీ వంట గ్యాస్, గృహజ్యోతి ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పేద కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలి

**-పర్వతగిరి ఎస్సై గుగులోత్ వెంకన్న**




తరంగాలు/పర్వతగిరి: మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని పర్వతగిరి ఎస్సై గుగులోత్ వెంకన్న కోరారు.మంగళవారం పర్వతగిరి పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్సై గా గుగులోత్ వెంకన్న బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం, ఇసుక తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఎస్ఐ విజయ్‌కుమార్‌ను సత్కరించిన వరంగల్ సిపీ అంబర్ కిషోర్





తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో ఈ నెల 12వ తేదిన నుండి 16వ తేదివరకు నిర్వహించిన 12వ ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో సైటిఫిక్ ఎయిడ్స్ టూ ఇన్వెష్టిగేషన్ ఫోటోగ్రఫీ విభాగంలో స్వర్ణపతకాన్ని సాధించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఎస్.ఐ విజయ్‌కుమార్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో పతకాన్ని గెలిచిన ఎస్.ఐ విజయ్‌కుమార్‌కు ముందుగా అభినందనలు తెలియజేస్తూ, ఇలాంటి పోలీస్ డ్యూటీ మీట్ల ద్వారా పోలీస్ అధికారులు పోలీస్ విధుల్లో మరింత రాణించేందుకు దోహదపడుతాయని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.

# ప్రతి వాహనాన్ని మంచి కండీషన్లో ఉండే విధంగా జాగ్రత్తగా చూసుకోవాలి

**-జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఐపీఎస్**

తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి:
ప్రతి వాహనాన్ని మంచి కండీషన్లో ఉండే విధంగా జాగ్రత్తగా చూసుకోవాలని జిల్లా యస్పి అన్నారు. మంగళవారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ వాహనాలను ఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో గల పోలీస్ వాహనాలు నిరంతరంగా వివిధ ప్రజాసేవలకు వినియోగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నూతన వాహనాలను సమకూర్చడంలో మరియు ఎలాంటి ఆటంకం కలగకుండా సాఫీగా ప్రజా సేవలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. వాహనాల నిర్వహణ లోటు పాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సమగ్ర నివేదికను నెలవారీగా సమర్పించాలని మోటార్ వాహనాల అధికారి కి తెలియజేశారు. వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంచి కండిషన్లో ఉంచుకోవాలని వాహన డ్రైవర్లకు ఆదేశించారు. పోలీసు అధికారుల ఆధీనంలో ఉన్న వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సొంత వాహనంలా మంచి కండిషన్లో ఉంచి ఎప్పటికప్పుడు సర్వీసింగ్, ఇంజన్ ఆయిల్, టైర్ల నిర్వహణ ఉత్తమ ప్రమాణాలను పాటించుకుంటూ డ్రైవర్లకు నిర్వహణపై ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించాలని తెలియజేశారు.



# స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానం పై ప్రదర్శన



తరంగాలు/ నడికూడ: నడికూడ మండల కేంద్రంలో రైతులకు స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంపై ప్రదర్శనను ఇస్తున్నామని ఎస్ఆర్ యూనివర్సిటీ విద్యార్థినిలు తెలిపారు. వారు మాట్లాడుతూ స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంలో అంటే వేప ఆకు సారం, కొబ్బరి వెన్న పాలు, కొత్తిమీర గింజల సారం వెల్లుల్లి మిరప సారం, బొప్పాయి ఆకు సారం మొదలైనవి తెగులు నియంత్రణ కోసం దేశీయ సాంకేతిక పరిజ్ఞానం అనేక ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. వేప సహజ క్రిమిసంహారక గుణాన్ని కలిగి ఉంటుందని కొబ్బరి, వెన్న, పాలు, మొక్కల పెరుగుదలను ప్రోత్సహించే సైటోకినిన్ హార్మోన్లను ప్రేరేపిస్తుందని కొత్తిమీర గింజల సారం క్రిమిసంహారక గుణాన్ని కలిగి ఉంటుంది. బొప్పాయి ఆకు సారం తెగుళ్లను తరిమికొట్టే నాణ్యత కోసం ఉపయోగిస్తారు. ఈ పద్ధతులు సహజమైన పర్యావరణ అనుకూలమైన స్థిరమైనవి మరియు మొక్కల ఆరోగ్యం, పర్యావరణం రెండింటికీ సంభావ్య ప్రయోజనాలతో రసాయన పురుగుమందులకు ప్రత్యామ్నాయంగా తరచుగా ఖర్చుతో కూడుకున్నవి అని తెగుళ్ళను నియతించడానికి పాత రోజుల్లో అనుసరించే ఫాలో దే ఓల్డెన్ టెక్నాలజీని తెలియజేయడానికి మొదలైనవి వాటిపై వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ విద్యార్థినీలు శ్రీలత, భవాని, శరణ్య, గాయత్రి, జోష్న, సింధు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నల్ల బెల్లం స్వాధీనం ముగ్గురు అరెస్ట్



తరంగాలు/తొర్రూరు: నర్సింహులపేట పోలీసులు భారీస్థాయిలో నల్లబెల్లం అక్రమ రవాణాను అడ్డుకున్నారు. చిత్తూరు నుండి నర్సింహులపేట మండలానికి అక్రమంగా తరలిస్తున్న నల్ల బెల్లం,పట్టికను పట్టుకోవడం తో పాటు ముగ్గురిని అరెస్టు చేసి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ గండ్రాతి సతీష్ తెలిపారు .ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా రామన్నగూడెం జయపురం క్రాస్ రోడ్డు వద్ద నర్సింహులపేట పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా టాటా ఏసీ వాహనంలో చిత్తూరు నుండి నర్సింహులపేట మండల పరిధిలోని తండాలలో విక్రయించేందుకు అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటాళ్ల నల్లబెల్లం, రెండు క్వింటాల పట్టికను స్వాధీనం చేసుకొని ,అక్రమ తరలింపుకు పాల్పడుతున్న మండల పరిధిలోని,దాసు తండాకు చెందిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు నరసింహులపేట ఎస్సై గండ్రాతి సతీష్ వివరించారు. వీటి విలువ సుమారు మూడు లక్షల ఇరవై వేల వరకు ఉంటుందని తెలిపారు.

ఎడిటర్ : గద్దం నాగరాజా RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# 410 మంది విద్యార్థినులకు స్కాలర్షిప్ ల పంపిణీ




**తరంగాలు /హనుమకొండ ప్రతినిధి**
సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా 410 మంది విద్యార్థినులకు స్కాలర్షిప్ ల పంపిణీ భారతదేశంలో అతి పెద్ద బంగారు వజ్రాభరణాల సంస్థలో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ సంస్థ,పింగిలి ప్రభుత్వమహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు స్కాలర్షిప్ ల పంపిణీ కారక్రమాన్నీ నిరహించింది.వరంగల్ నగరం నలుమూలల నుండి విద్యార్థినులు మలబార్ గ్రూప్ కార్పొరేట్ సోషల్ రెసొనిఫిటెట్లో భాగంగా ఈ స్కాలర్ రిప్పులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో సిక్తా పట్నాయక్ ఐఏఎస్ జిల్లా కలెక్టర్,మేజిస్ట్రేట్ హన్మకొండ, అంబర్ కిషోర్ ఝూ పోలీస్ కమీషనర్ వరంగల్, హన్మకొండ డి ఐ ఈ ఓ గోపాల్,వరంగల్ డి ఐ ఈ ఓ మాదవరావు ప్రభుత్వ ప్రతినిధులు ప్రభత్వజూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థినిలు, మలబార్ డైమండ్ రఫ్ అఫ్ తెలంగాణ హెడ్ షానిబ్, స్టోర్ హేడ్ అజీశ్ అహమేధీ,మేనేజ్ మెంట్ సభ్యులు పాల్గొనార్లు ప్రతిభ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధారంగా 470 మంది విద్యార్థినుల దరఖాస్తులను పరిశీలించి ఒక్కొక్కరికి 6000 నుండి 8000/- చొప్పున రూ. 37,90,000 స్కాలర్షిప్ మొత్తాన్ని ప్రకటించారు.తెలంగాణ రాష్ట్ర వాప్తంగా 4,500 మంది పేద విదార్థినులను ఎంపిక చేసి రూ 8,000ల నుండి 10,000/- వరకు స్కాలర్షిప్ లు అందిస్తామని ఈ సందర్భంగా మలబార్ గ్రూపు ప్రకటించింది.మలబార్ గ్రూప్ యొక్కనిబద్ధతలో భాగంగా సామాజిక సేవ కార్యక్రమాలకు దాతృత్వకారకలాపాలకు గోల్డ్ అండ్ డైమండ్స్ లాబాలలో 5% ఈ ప్రాంతంలో ఖర్చుపెడుతుంది. మలబార్ గ్రూపు సహాయ కారక్రమాల్లో ముఖ్యంగా గృహ నిరాణం,వైద్యసహాయం పర్యావరణ పరిరక్షణ,మహిళా సాధికారత రంగాల్లో దృష్టి సారిస్తుంది. గత 20 సంవతరాలలో మలబార్ గ్రూప్ వారి మలబార్ చారిటబుల్ ట్రస్ట్ అవసరాల్లో ఉన్న7. 63 లక్షల మందికి కోట్ల రూపాయలకు పైగా వైద్యసహాయంగా ప్రకటించింది.పేదల గృహనిరాణం కోసం 2004లో మలబార్ హౌసింగ్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపి ఇపటి వరకు ఈ ట్రస్ట్ 21,211 పేద కుటుంబాలకు 72.11 కోట్ల రూపాయలకు మించి అందించింది. హూమ్ ఫర్ హెరీమెస్' కారక్రమం కింద మలబార్ గ్రూప్ 730 మందికి పైగా గృహ నిర్మాణం కోసం ఒక్కొక్కరికి రూ.50,000 చొపున ఆర్థిక సహాయం అందించారు.2007 నుండి మలబార్ గ్రూప్ బాలికల విద్యకు మద్దతునిస్తోంది ప్రభుత్వజూనియర్ కళాశాల లో చదువుతున్న బాలికలకు స్కాలర్షిప్ లను అందిస్తుంది. ఇంటర్మీడియట్ మొదటి సంవతక్షం విదార్థులకు ప్రతి సంవతరం రూ.2000/- నుండి 3000/- వరకు ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు.


# అయ్యగారి పల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**-ఎంజీఎన్ఆర్ఇజీఎస్ నిధుల నుండి 15 లక్షలు మంజూరు**
**-ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూరెల్లి సతీష్**




**తరంగాలు/ఇనుగుర్తి/ ఇనుగుర్తి:**ఇనుగుర్తి మండలం అయ్యగారి పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎంజిఎంఆర్ఈజిఎస్ నిధుల నుండి మంజూరు అయిన 15 లక్షల విలువ చేసే సీసీ రోడ్లను మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆదేశాల మేరకు సీసీ రోడ్లను కాంగ్రెస్ పార్టీ ఇనుగుర్తి మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, అయ్యగారి పల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు మామిడి జనార్ధన్, ఏఈ.మానస రెడ్డి, అయ్యగారి పల్లి ఎంపిటిసి మాలోత్ మంజుల-మంగ్య నాయక్, పల్లి మాజీ సర్పంచ్ మామిడి శోభన్, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మలిశెట్టి శ్యాం, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోత్ సూర్య నాయక్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టు రాజు, అయ్యగారి పల్లి మాజీ ఉపసర్పంచ్ మద్దికుంట్ల వెంకన్న,మాజీ వార్డ్ మెంబర్లు మార్క శ్యాంసుందర్, బొల్లు కృష్ణ, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టం చరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ యూత్ ప్రధాన కార్యదర్శి చీకటి స్టాలిన్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మామిడి భద్రయ్య, గ్రామ యూత్ అధ్యక్షులు మార్క నరేష్, సీనియర్ నాయకులు తోట బుచ్చయ్య,మద్దికుంట్ల యాకన్న, మేకల యాకన్న, కొంతం శ్రీనివాస్, మార్క సూరయ్య, చీకటి కట్టయ్య, చీకటి అశోక్, మార్క సారయ్య, చీకటి మల్లయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి అర్హులు దరఖాస్తు చేసుకోండి




**తరంగాలు/హైదరాబాద్ :** ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి అర్హులు దరఖాస్తు చేసుకోనుటకు కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా జర్నలిస్ట్ పెందోట కిషన్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకానికి నైపుణ్య ధ్రువీకరణ తర్వాత 5-7 రోజులపాటు ప్రాథమిక శిక్షణ ఉంటుందని, అదేవిధంగా 15 రోజుల పాటు అధునాతన శిక్షణ కోసం దరఖాస్తు చేసుకో వచ్చునని తెలుపుతూ, శిక్షణ తర్వాత రూ.15 వేల విలువైన పనిముట్లను ప్రోత్సాహకంగా అందిస్తారని పేర్కొన్నారు. బ్యాంకు ద్వారా మొదటి విడతగా లక్ష రూపాయలు, రెండో విడతగా రెండు లక్షల రూపాయలు ఋణం అందించ బడుతుందని తెలిపారు. స్వయం ఉపాధిగా వృత్తిలో చేతి పనిముట్ల ను ఉపయోగించే వడ్రంగి, కమ్మరి, కంసాలి, స్వర్ణకార, కుమ్మరి, మేదరి, ఉప్పరి, వెదురు బుట్టలు అల్లేవారు, బొమ్మలు చేసేవారు, రజకులు, నాయీ బ్రాహ్మణ, దర్జీలు, చేపల వలలు తయారు చేసేవారు, పూలు అల్లేవారు, తదితర 18 చేతి వృత్తులు చేసేవారికి ఈ పథకం ద్వారా ఎంతో ప్రయోజనం కలుగు తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధిని సాధించేందుకు తోడ్పడుతుంద న్నారు.అర్హులైన చేతివృత్తులు, హస్త కళాకారులు సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్లో దరఖాస్తు చేసుకో వచ్చునని తెలిపారు.

# ఏపీ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ




**తరంగాలు/అమరావతి :** ఏపీ ప్రభుత్వానికి హైకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. భూసేకరణ ప్రక్రియలో సేకరించిన భూముల్లో ఇచ్చిన ప్లాట్స్‌ను రద్దు చేస్తూ ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను ధర్మాసనం కొట్టివేసింది. రైతులకు ఇచ్చిన ప్లాట్స్‌ను రద్దు చేస్తూ ఇచ్చిన నోటీసులను కూడా హైకోర్ట్ ధర్మాసనం కొట్టేసింది. కమిషనర్, డిప్యూటీ తహశీల్దార్ ఇచ్చిన నోటీస్‌లు చెల్లవని న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్లాట్లను రద్దు చేస్తూ తమకు ఇచ్చిన నోటీసులను హైకోర్ట్‌లో రైతులు సవాల్ చేశారు. ఈరోజు విచారణకు రాగా... రైతుల తరపున న్యాయవాదులు కారుమంచి ఇంద్రనీల్ బాబు, ఆదినారాయణ రావు వాదనలు వినిపించారు. వీరి వాదనలను ధర్మాసనం పరిగణలోకి తీసుకుంది. మొత్తం 862 ప్లాట్లు రద్దు చేస్తూ సీఆర్‌డీఏ నోటీస్‌లు జారీ చేసింది. ఈ నిర్ణయం సీఆర్‌డీఏ చట్టం, మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధమని న్యాయవాదులు వాదనలు వినిపించారు. చట్టంలో మార్పులు తెచ్చామని ప్రభుత్వం చెప్పింది. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం రద్దు నిర్ణయాన్ని హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది

# కేరళ రాష్ట్రాన్ని ఓటు బ్యాంకు రాజకీయాలతో చూడలేదు



**తరంగాలు/తిరువనంతపురం:**
రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో కేరళలో బీజేపీకి రెండు అంకెల సీట్లు వస్తాయని ప్రధాని మోదీ అన్నారు. సెంట్రల్ స్టేడియంలో ఎన్డీఏ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేరళ ప్రజల మనోభావాలను, ఆశయాలు నిజం అయ్యేలా చర్యలు తీసుకోవడం తన గ్యారెంటీగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. కేరళ రాష్ట్రాన్ని తమ పార్టీ ఎన్నడూ ఓటు బ్యాంకు రాజకీయాలతో చూడలేదని ఆయన తెలిపారు. 2019లో బీజేపీ ఓట్ల శాతం రెండు అంకెలు దాటిందని, ఇక 2024లో బీజేపీ రెండు అంకెల సీట్లను గెలుచుకోబోతోందన్నారు. ఎన్నికల్లో 400 సీట్ల టార్గెట్‌తో పనిచేస్తున్న కేరళ కూడా భాగస్వామ్యం అవుతుందని ప్రధ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స అందించకున్నా.. కేంద్ర సర్కారు కేరళక ప్రాముఖ్యత ఇచ్చిందన్నారు. సీపీఎం పాల్పడుతోందని ఆరోపించిన కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో ఆ పార్టీతోనే పొత్తు పెట్టుకుంటున్నట్ల ఆరోపించారు.

# మండల పార్టీ అధ్యక్షుడు జన్ను గణేష్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**తరంగాలు/ఖిలా వరంగల్ :** ఖిలా వరంగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా జన్ను గణేష్ నూతనంగా ఎన్నికైన సందర్భంగా మండల, నియోజకవర్గ, వరంగల్ మున్సిపాలిటీ పరిధిలోని పలువులు నాయకులు, కార్యకర్తలు బోకే అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మండలంలో పేరుకుపోయిన పలు సమస్యలను గుర్తించి పరిష్కరించాల్సిందిగా, అర్హులైన లబ్ధదారులకు అందాల్సిన ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా చూస్తూ, అందరికి అందుబాటులో ఉంటూ ఖిలా వరంగల్ మండలంను ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. ఈ సందర్భంగా జన్ను గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటూ రాబోయే పార్లమెంట్,మున్సిపాలిటీ ఎన్నికలో గెలుపే లక్ష్యంగా పని చేస్తానని,మనమందరం కలిసి పని చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఎన్నిక ఏదైనా విజయం కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు.నాకు సకరించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కనకదుర్గమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన చిలువేరు సమ్మయ్య గౌడ్



**తరంగాలు/కేసముద్రం/** కేసముద్రం మండలం బేరువాడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కనకదుర్గమ్మ ఆలయ నిర్మాణానికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కనకదుర్గ ఆలయ కమిటీకి 18,018 రూ రూపాయల (50 బస్తాల సిమెంట్) భారీ విరాళాన్ని చెక్ రూపంలో అందజేశారు.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ ఇటీవల వివిధ గ్రామాలలో గుడి నిర్మాణాల అలంకరణ కొరకు గ్రానైట్ ను అందజేయడం అదేవిధంగా ఇప్పుడు కనకదుర్గమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి నా ద్వారా ఈ విరాళాన్ని అందజేయడం అదృష్టంగా భావించి దుర్గమ్మ తల్లి నాకు ఈ అవకాశం కల్పించినందుకు సంతోషిస్తూ ఆలయ కమిటీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.అదేవిధంగా ఎంపీటీసీ బోడ కవితా రాజేందర్,మాజీ ఉప సర్పంచ్ రాజమణి బీముడు,ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మేము అడిగిన వెంటనే స్పందించి మాకు ఇంత పెద్ద సహాయాన్ని అందించినందుకు ఆ దుర్గమ్మ తల్లి ఆశీస్సులు వారికి వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉంటాయని కోరుకుంటూ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు దామర కొండ ప్రవీణ్, గుగులోత్ మామ్,జి.హచ్యా,బోడ లక్ పతి, చిన్నహచ్యా, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంతరాలు లేని విద్యుత్ సరఫరా కొనసాగించాలి

**-విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ విజయ్**



**తరంగాలు/కేసముద్రం/**
విద్యుత్ సరఫరాలో ఎలాంటి అవాంతరాలు లేకుండా సరఫరాను అందించేందుకు సిబ్బంది కృషి చేయాలని ట్రాన్స్కో మానుకోట డివిజనల్ ఇంజనీర్ విజయ్ ఆదేశించారు. కేసముద్రం మండల కేంద్రంలో మంగళవారము విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని కేసముద్రం, ఇనుగుర్తి మండలాల విద్యుత్ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పలు సూచనలు, ఆదేశాలు జారీ చేసారు. విద్యుత్ వినియోగదారులందరికీ నాణ్యమైన విద్యుత్ నిరంతరాయంగా అందించేలా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. లైన్ల మరమ్మతులు, ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మతులు జరిపే ముందు ఆయా వినియోగదారులకు, పై అధికారులకు విధిగా ముందస్తు సమాచారం ఇవ్వాలని, ఆ తర్వాతనే సదరు పనులు కొనసాగించాలని సూచించారు. త్వరలో జరగనున్న ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సమయంలో సిబ్బంది అందు బాటులో ఉండాలని, సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం ద్వారా అర్హులైన వినియోగదారులందరికీ లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. వినియోగదారులు కూడా విద్యుత్ సంస్థకు సహకరించాలని, ప్రతి వినియోగదారుడు మీటర్ ద్వారానే విద్యుత్ను వినియోగించుకోవాలని
కోరారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడవద్దన్నారు. సిబ్బంది కూడా విద్యుత్ చౌర్యాన్ని అరికట్టే చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక విద్యుత్ అధికారులు, సిబ్బంది విధుల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించినా సహించేది లేదన్నారు. వినియోగదారుల పట్ల దురుసుగా వ్యవహరించవద్దని, సౌమ్యంగా మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏ డి ఈ శ్రీనివాసులు, ఏ ఈ రాజు , శశిధర్, ఏ ఏ ఓ రమేష్, సబ్ ఇంజనీర్ కరుణాకర్ , విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో 287వ రోజు అన్నదాన కార్యక్రమం



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో పెద్దమ్మగడ్డ , హనుమకొండ ప్రాంతానికి చెందిన కలకోట్ల రాధమ్మ - కీ.శే ఉప్పలయ్య దంపతుల చిన్న కుమారుడు కలకోట్ల సుమన్ పుట్టినరోజు సందర్భంగా కలకోట్ల అనిత - సుమన్ దంపతుల సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్ , హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 287వ రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలకోట్ల సుమన్ - అనిత , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వీ , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యారోగ్యశాఖలో డూప్లి'కేటుగాళ్లు'..!



**తరంగాలు/ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి / ఖమ్మం**

ఖమ్మం జిల్లా వైద్యారోగ్యశాఖ కొద్దిరోజులుగా అబాసుపాలవుతోంది. ఏండ్లుగా పేరుకుపోయిన అనేక సమస్యలు, అవినీతి ఆరోపణలు, అక్రమ డిప్యూటేషన్లు, నకి'లీలలు' ఒక్కొక్కటిగా వెలుగు చూస్తుండటంతో 'కుంటి'సాకులు చూపుతూ తప్పించుకునే యత్నాలు సాగుతున్నాయి. శాఖ బాధ్యతలు చూడాల్సిన అధికారి సెలవు పొడగించుకుంటూ వెళ్తుండటం అనుమానాలకు తావిస్తోంది.

**రెగ్యులర్ డీఎంహెచ్‌వోకు వివరణల ఉచ్చు..**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైద్య ఆరోగ్యశాఖపై దృష్టి సారించడంతో లోటుపాట్లు వెలుగు చూస్తున్నాయి. వీటిపై వివరణ ఇవ్వాల్సిందిగా ముగ్గురు మంత్రులు మల్లు భట్టివిక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత శాఖ జిల్లా రెగ్యులర్ అధికారి మాలతికి సూచించారు. కానీ ఆమె అవేవీ పట్టించుకోకుండా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధిర సభ సందర్భంగా తన కాలుకు ఫ్ర్యాక్చర్ అయిందనే పేరుతో సెలవులో ఉంటూనే తన శాఖ పరిధిలో నడిపించాల్సిందంతా నడిపిస్తున్నారనే ఆరోపణలున్నాయి. కానీ మంత్రులు కోరిన వివరణలు మాత్రం ఇవ్వట్లేదని తెలుస్తోంది. ఒక్క రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డే 17కు పైగా వివరణలు ఆమె నుంచి ఆశించినట్టు సమాచారం. సెలవులో ఉన్నాననే పేరుతో ఏ ఒక్కదానికీ ఆమె సమాధానం ఇవ్వలేదని సమాచారం. నవంబర్ నెలలో రిటైర్‌మెంట్ ఉన్న రెగ్యులర్ డీఎంహెచ్‌వో తన మెడకు ఉచ్చుబిగుసుకోకుండా జాగ్రత్తలో భాగంగా సెలవులో ఉన్నా గతంలో ఆమె చేసిన తప్పిదాలు వీడని నీడలా వెంటాడుతున్నాయని చెప్పవచ్చు. దీనిలోనే ఒకటిగా డూప్లికేట్ సర్టిఫికెట్లతో ఉద్యోగ విధుల వ్యవహారమని వైద్యారోగ్యశాఖ సిబ్బంది చర్చించుకుంటున్నారు.

# అదనపు కట్నం వేదింపులకు వివాహిత బలి

**-భర్త ,అత్తమామల వేధింపులతో మనోవేదనకు గురైన యువతి...**
**-శారీరకంగా,మానసికంగా ఇబ్బంది పెట్టడం తో కుంగి పోయిన అర్చన...**
**-నిద్రాహారాలు లేక ఆరోగ్యం క్షినించి మృత్యువాత...**








**తరంగాలు/వర్ధన్నపేట:**అదనపు కట్నం తేవాలంటూ భర్త, అత్తింటి వారి వేధింపులు భరించలేక ఒక వివాహిత మృత్యువాత పడిన సంఘటన వర్ధన్నపేట పోలీసు స్టేషను పరిధిలో జరిగింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన బేతి వెంకటేశ్వర్లు విజయ దంపతులకు ఒక కుమారుకు ,కుమార్తె శృతి ఉన్నారు.శృతిని వరంగల్ కొత్తవాడకు చెందిన సందీప్ అనే సాఫ్ట్వేర్ ఉద్యోగికి 2022 డిసెంబర్ 18న అన్ని లాంఛనాలతో వివాహం జరిపించారు. వివాహ అంతరం రెండు నెలల పాటు అన్యోన్యంగా సాగిన వారి వైవాహిక జీవితంలో అదనపు కట్నం పెనుభూతంగా మారింది. దీంతో ప్రతీ రోజూ భార్యను శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురి చేయడంతో కొత్త జీవితంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న అర్చన కృంగి పోయింది.రోజు రోజుకు భర్త సందీప్,అత్త మామలు అదనపు కట్నం కోసం వేధించ సాగారు. అంతే కాకుండా భర్త అత్తమామలు అర్చనను చితకబాది, తిండి కూడా పెట్టకుండా ఇంటి గేటు ముందు నిబెట్టేవారని తల్లి తో చెబుతూ అర్చన కన్నీరు మున్నీరుగా విలపించేది.వారి వేధింపులు తట్టుకుంటూనే ఇన్ని రోజులు అత్తారింటి వద్ద తీవ్ర మనోవేదన,నరకం అనుభవించింది. అయితే 25వ తేదీ అల్లుడు సందీప్ దగ్గరనుండి ఫోన్ వచ్చింది. అదనపు కట్నం ఇస్తేనే మీ కూతురు నా తోపాటు ఉండాలని లేదంటే తీసుకువెళ్లాలని తెగేసి చెప్పాడు. ఆందోళన చెందిన అర్చన తల్లితండ్రులు సోమవారం తమ కూతురిని తీసుకొని వచ్చారు. ఈ క్రమంలో మనోవేదనకు గురైన ఆమె ఆరోగ్యం క్షీణించి,అపస్మారస్థితిలోకి వెళ్లడంతో వెంటనే వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అర్చన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తన కూతురు మృతికి భర్త సందీప్, అత్తామామల వేధింపులే కారణమని, నా కూతురి మృతికి కారణమైన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని తల్లి విజయ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వర్ధన్నపేట పోలీసులు తెలిపారు.

# సేంద్రియ వ్యవసాయం రైతుల ఇంట సిరుల పంట

**-ఎం ఆర్ సి బి చైర్మన్, రైతు డాక్టర్ తక్కలపల్లి సత్యనారాయణ రావు..**







**తరంగాలు/వర్ధన్నపేట:**సేంద్రియ వ్యవసాయం తో రైతుల ఇంట సిరుల పంట పండుతుందని ఎం ఆర్ సి బి చైర్మన్, రైతు డాక్టర్ తక్కలపల్లి సత్యనారాయణ రావు అన్నారు.వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని తన వ్యవసాయ క్షేత్రంలో సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం ప్రారంబించారు. ఈ సందర్భంగా ఫామాయిల్ సాగు ప్రారంబించారు.రసాయనాలకు దూరంగా డ్రిప్ ఇరిగేషన్ పద్ధతి ద్వారా పంటలు సాగు చేస్తూ పశువుల ఎరువు, జీవామృతం, డీకంపోజ్ ఎరువులు, వేస్ట్ డీకంపోజ్ ఎరువులు, ఆవుపేడ, ఆవుమూత్రం, వేపపిండి, వేపాకు తదితర ప్రకృతి పరమైన ఎరువులను వాడుతూ వ్యవసాయం చేస్తూ తోటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ అధికారులు రైతులకు అవగాహన కలించారు. అనంతరం డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ..వ్యవసాయంలో రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగం ఎక్కువైంది.దీంతో పాటు ప్రజల ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. అందుకే రసాయానాలు వాడకుండా సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేస్తున్నానని చెప్పారు. రైతులు అందరూ సేంద్రియ వ్యవసాయం చేయాలని కోరారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు,గ్రామస్తులు , అధికారులు తదితరులు పాల్గొన్నారు




# బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

**-ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి...**
**-హన్మకొండ 59,60 వ డివిజన్ నుండి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక....**





**తరంగాలు.**హన్మకొండ 59,60 వ డివిజన్ నుండి పలువురు యువకులు హన్మకొండ విశాల్ భవన్ లో జిల్లా సోషల్ మీడియా కొ-ఆర్డి నేటర్ కేతిడి దీపక్ రెడ్డి, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముస్తాక్ నేహాల్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సంధర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి వారికి పార్టీ ఖండూవాలు కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో టి.కార్తీక్ రెడ్డి, టి. మానికంట, వి అరుణ్ రావు, ఏ. సుమిత్ రెడ్డి, అభినయ్ రెడ్డి, సుందీప్ వర్మ. శ్రీ రామ్ రెడ్డి, పి . రేవంత్ రెడ్డి, జె. కరణ్, బి,సందీప్, ఏం. రంజిత్, బి. కార్తీక్, సచిన్, మొహమ్మద్ ఖలీల్, మొహమ్మద్ ఫహాద్, మొహమ్మద్ ప్రవీణ్, అఫ్జాల్ మియా, శశి. ఎస్.కే. ఫయీం, సయ్యద్ మునవ్వర్, అక్రం , నవీన్, సాబాజ్, సాయిరాం తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్బంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం అని అన్నారు.ఇందిరమ్మ రాజ్య స్థాపనకోసం మన ముఖ్యమంత్రి తీసుకువచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు ప్రజలకు ఎంతో దగ్గర చేసాయి. ప్రజల్లోకి ఈ పథకాలు చొచ్చుకు పోయాయి. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలకు ఆకర్షితులై ఈ రోజు యువత కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.ఎలాగయితే మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకు వచ్చామో అలాగే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అందరు కలిసి కట్టుగా పని చేసి భారీ మెజారిటీ తో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని గెలిపించుకొని రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి గా చేసుకోవాలి అని పార్టీ శ్రేణులను కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రవి కిరణ్, అనుకోటి పున్నం చందర్, బొజ్జ సమ్మయ్య యాదవ్ మొహమ్మద్ అంకుష్, దేవన విష్ణువర్ధన్ రెడ్డి, సిరబోయిన సతీష్ తదితరులు పాల్గొన్నారు